తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
గురువారం, ఫిబ్రవరి 27, 2025 | సంపుటి-1 సంచిక-77 పేజీలు - 12
The Largest Readers Local Digital Daily




## నేడే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

### ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్

- 48 గంటల ముందే ప్రచారానికి తెర
- జోరుగా మద్యం, నగదు పంపిణీ
- నోట్ల కోసం అర్రులుచాసిన పట్టభద్రులు, టీచర్లు
- ఉమ్మడి జిల్లాలో 77,962 మంది ఓటర్లు
- పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి
- పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్లు



### ఓటు ఎటువైపు?

- ఉపాధ్యాయుల, పట్టభద్రుల మద్దతెవరికి
- వారిని ప్రసన్నం చేసుకునేందుకు అష్టకష్టాలు పడ్డ అభ్యర్థులు
- పట్టభద్రులు, టీచర్లు ఓటుకు నోటు అమ్ముకోవడంపై పలువురు విస్మయం

మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్ల నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికలు గురువారం జరగనున్నాయి. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇప్పటికే అధికారులు ఎన్నికల ఏర్పాట్లను పూర్తి చేశారు. ఎన్నికలకు 48 గంటల ముందే ప్రచారానికి బ్రేక్ వేయగా మద్యం, నగదు, తాయిలాల ఏర్పాట్లు జోరుగా కొనసాగాయి. ఈ నియోజకవర్గానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి 15 మంది, పట్టభద్రుల స్థానానికి 56 మంది మొత్తం 71 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. కొందరు స్వతంత్ర అభ్యర్థులు కూడా తాయిలాలు అందించినట్లు సమాచారం. సాదారణ ఎన్నికలను తలదన్నేలా ఎమ్మెల్సీ ఎన్నికలు మారడంతో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఇదిలావుండగా ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా పట్టభద్రులు, టీచర్ల ఓటర్లు మొత్తం 77,962 మంది ఓటు హక్కను వినియోగించుకోనున్నారు.

వివరాలు 3లో

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

## సిద్దిపేట వెంకన్న స్వర్ణోత్సవ వైభవం వెల్లివిరియాలి

- స్వర్ణోత్సవ వార్షిక బ్రహ్మోత్సవాలకు చిన్న జీయర్ స్వామికి ఆహ్వానం
- అందరూ సమన్వయంతో ఉత్సవాలను నిర్వహించాలి
- స్వర్ణోత్సవ వేడుకలకు లక్ష రూపాయల విరాళం
- సిద్దిపేట వెంకటేశ్వర స్వామి దేవాలయ స్వర్ణోత్సవ వార్షిక బ్రహ్మోత్సవాల పై సమీక్ష నిర్వహించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

6





మాజీ జడ్పీటీసీ
### పబ్బ మహేశ్ గుప్త జన్మదిన వేడుకలు
అనాథ ఆశ్రమంలో నిత్యవసర సరుకులు,పండ్ల పంపిణీ

2

ఆ శంకరుడి దీవెనలు
### ప్రతిఒక్కరి పై ఉండాలి

- లయకారుడికి నీలం మధు ప్రత్యేక పూజలు

5



క్రైస్తవ మత గురువు
### రాబిన్ సన్ కన్నుమూత

- నేడు అంత్యక్రియలు

2



## ఏడుపాయల జనసంద్రం

శివ నామస్మరణతో మారుమ్రోగిన ఆలయం



లక్షల్లో తరలివచ్చిన భక్తులు




- అంగరంగ వైభవంగా జాతర ప్రారంభం
- దుర్గమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి దామోదర రాజనర్సింహ్మ
- కుటుంబంతో దర్శనం చేసుకున్న కలెక్టర్ రాహుల్ రాజ్
- నదిలో పుణ్యస్నానాలు ఆచరించి, మొక్కులు తీర్చుకున్న భక్తులు

తెలంగాణ రాష్ట్రంలోనే పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల శ్రీ వనదుర్గాభవాని అమ్మవారి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా ఘనంగా కన్నుల పండుగగా ఉత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రిని పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు, ఈవో చంద్రశేఖర్ ఘన స్వాగతం పలికారు. మంజీరా నది పాయలలో ఏర్పాటు చేసిన శివుడు, లింగం, గోవుల భారీ సెట్టింగ్ వద్ద మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక పూజలు నిర్వహించి మూడు రోజులు జరిగే జాతర ప్రారంభించారు. రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో, సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు మంత్రి తెలిపారు.

4

మెదక్ ప్రతినిధి / పాపన్నపేట, (సిరిన్యూస్)




# డంపింగ్ యార్డ్ కంపు మాకు వద్దు



- కొనసాగుతున్న నిరసనలు, రిలే దీక్షలు
- 22రోజులుగా ఆందోళన చేపడుతున్నా ఎలాంటి స్పందన లేదు
- జేఏసీ నాయకుల ఆరోపణ
- రిలే నిరాహారదీక్షలో రెడ్డి సంఘం సభ్యులు
- ఉద్యమానికి రూ.లక్షా డెబ్బైవేలు సహకారం

**గుమ్మడిదల, ఫిబ్రవరి 26 సిరి న్యూస్ :** డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేయవద్దని గత 22 రోజులుగా ఆందోళన చేపడుతున్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లభించలేదని జేఏసీ నాయకులు ఆరోపించారు.డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా చేపడుతున్న పోరాటం లో భాగంగా బుధవారం నాడు మహిళలు శివునికి అభిషేకం చేసి ఈ ప్రాంతం నుండి డంపింగ్ యార్డ్ ఎత్తివేసే విధంగా సంకల్పించాలని ఆయనను కోరారు. శంభో శంకర మా బాధ విని డంపింగ్ యార్డ్ ను తొలగించయ్యా, శివయ్య ఇక్కడ డంపింగ్ యార్డ్ వద్దయ్య అంటూ నినాదాలు చేశారు. శివరాత్రి పండుగ పర్వదినం అయిన డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా నల్లవల్లి కొత్తపల్లి గ్రామాలలో ఆందోళన చేపట్టినారు డంపింగ్ యార్డ్ ను ఈ ప్రాంతం నుండి తొలగిస్తే మేమంతా పండుగ చేసుకున్నట్టే అని వారు ఆ దేవుని వేడుకుంటున్నారు.

### రూ. లక్ష యాభై వేలు ప్రకటించిన రెడ్డి సంఘం

డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా చేపడుతున్న ఉద్యమానికి తన వంతు సహకారంగా గుమ్మడిదల రెడ్డి సంఘం ఆధ్వర్యంలో లక్ష 50 వేల రూపాయలు జేఏసీ కి అందజేశారు. త్వరలోనే ఉద్యమమును ఉధృక్తం చేస్తామని వారు హెచ్చరించారు.17 రోజులుగా చేపడుతున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా బుధవారం నాడు రెడ్డి సంఘం సభ్యులు దీక్షలో పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ ఓటింగ్ ను సచ్ఛందంగా బహిష్కరించాలి..

ఈ ప్రాంత ప్రజలు వ్యతిరేకిస్తున్న డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేయడంపై గురువారం నాడు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలను స్వచ్ఛందంగా అందరూ బహిష్కరించాలని అన్ని పార్టీల నాయకులు ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. పట్టభద్రులు మరియు టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికలను స్వచ్ఛందంగా బహిష్కరించి ఈ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేయకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని జేఏసీ కోరింది. ఎవరు కూడా ఓటు హక్కు వినియోగించకపోతే ఎలక్షన్ అథారిటీకైనా ఇక్కడి ప్రజల బాధలు అర్థమవుతాయని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా బహిష్కరించాలని వారు కోరారు.ఇది మన కోసం, మన ప్రాంతం కోసం, మన పిల్లల భవిష్యత్తు కోసం మనం స్వచ్ఛందంగా చేస్తున్న పోరాటం ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేస్తున్నాం. కొంతమంది టీచర్లు మేము సైతం బహిష్కరిస్తామని తెలిపారు

---

## మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశ్ గుప్త జన్మదిన వేడుకులు

### అనాథ ఆశ్రమంలో నిత్యవసర సరుకులు,పండ్ల పంపిణీ



**శివంపేట్ ఫిబ్రవరి 26 ( సిరి న్యూస్ ) :** శివంపేట మండల మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా 46వజన్మదినం సందర్భంగా పిఎంజి యువసేన సభ్యులు ఉసిరిక పల్లి కృష్ణారావు, శ్రీనివాస్ గౌడ్ బేతాని అనాథ ఆశ్రమంలో నిత్యవసర సరుకులు, పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఫ్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, స్థానిక ఉప సర్పంచ్ రాజీపేట పద్మా వెంకటేశ్వర్ ముదిరాజ్,మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపిటిసిలు జిల్లా బిఆర్ఎస్ నాయకులు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు పబ్బమహేష్ గుప్తను సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## క్రైస్తవ మత గురువు రాబిన్ సన్ కన్నుమూత



**మెదక్ టౌన్ ఫిబ్రవరి 27 (సిరి న్యూస్):** గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న క్రైస్తవ మత గురువు రాబిన్ సన్ బుధవారం నాడు పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో కన్నుమూశారు. రాబిన్ సన్ (73) మెదక్ సీఎస్ఐ మహా దేవాలయం (చర్చ్) లో దాదాపు దశబ్ద కాలం పాటు ప్రెస్బిటరీ ఇంచార్జ్ గా పని చేశారు. పట్టణానికి చెందిన అయన మెదక్ అధ్యక్ష మండలంలో వైస్ చైర్మన్ గాను మినిస్ట్రియల్ కన్వీనర్ హోదాలో పనిచేసాడు. రాబిన్ సన్ మరణంతో క్రైస్తవులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.నేడు అయన అంత్యక్రియలు జరుగుతాయని మెదక్ సిఎస్ఐ వర్గాలు వెల్లడించారు.



# నేడే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

- ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్
- 48 గంటల ముందే ప్రచారానికి తెర
- జోరుగా మద్యం, నగదు పంపిణీ
- నోట్ల కోసం అర్రులుచాసిన పట్టభద్రులు, టీచర్లు
- ఉమ్మడి జిల్లాలో 77,962 మంది ఓటర్లు
- పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి
- పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్లు





మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్ల నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికలు గురువారం జరగనున్నాయి. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇప్పటికే అధికారులు ఎన్నికల ఏర్పాట్లను పూర్తి చేశారు. ఎన్నికలకు 48 గంటల ముందే ప్రచారానికి బ్రేక్ వేయగా మద్యం, నగదు, తాయిలాల ఏర్పాట్లు జోరుగా కొనసాగాయి. ఈ నియోజకవర్గానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి 15 మంది, పట్టభద్రుల స్థానానికి 56 మంది మొత్తం 71 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. కొందరు స్వతంత్ర అభ్యర్థులు కూడా తాయిలాలు అందించినట్లు సమాచారం. సాదారణ ఎన్నికలను తలదన్నేలా ఎమ్మెల్సీ ఎన్నికలు మారడంతో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఇదిలావుండగా ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా పట్టభద్రులు, టీచర్ల ఓటర్లు మొత్తం 77,962 మంది ఓటు హక్కను వినియోగించుకోనున్నారు.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

### మెదక్ జిల్లాలో 13,819 ఓటర్లు...

జిల్లాలో ఈసారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో 13,819 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో ఉపాధ్యాయ ఓటర్లు 1,347 మంది ఉండగా, పట్టభద్రుల నుంచి 12,472 మంది ఓటర్లు ఉన్నారు. జిల్లాలో 21 పోలింగ్ కేంద్రాలు ఉపాధ్యాయ స్థానానికి, 22 పోలింగ్ కేంద్రాలు పట్టభద్రుల కోసం సిద్ధం చేశారు. ఎన్నికల నిర్వహణకు ఆరుగురు ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, ముగ్గురు వీఎస్‌టీలు, 21 మంది ఎంసీసీలు, 9 మంది సెక్టోరియల్ అధికారులు 22 మంది పోలింగ్ అధికారులు, 22 మంది సహాయ అధికారులు, 44 మంది ఇతర సిబ్బంది, 22 మంది మైక్రో అబ్జర్వర్లను ఇప్పటికే నియమించారు.

### సంగారెడ్డి జిల్లాలో 28,342 మంది ఓటర్లు..

సంగారెడ్డి జిల్లాలో 25,652 మంది ఓటర్లు తమ ఓటు హక్కను వినియోగించుకోనున్నారు. ఇందులో 25,652 పట్టభద్రుల ఓట్లు, 2690 ఓట్లు ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా మొత్తంగా 28,342 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. కాగా పట్టభద్రుల నియోజకవర్గానికి 40 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ నియోజకవర్గానికి 28 పోలింగ్ కేంద్రాలు మొత్తం 68 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల కేంద్రాలకు సరిపడా సిబ్బందిని నియమించడమే కాకుండా అదనంగా 20 శాతం సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు.

### సిదిపేట జిల్లాలో 35,801 మంది ఓటర్లు

సిద్దిపేట జిల్లాలో 35,801 మంది ఉపాధ్యాయ, పట్టభద్రుల ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో పట్టభద్రులు 32,589 మంది ఉండగా, టీచర్లు 3,212 మంది ఉన్నారు. కాగా పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల చుట్టూ 163 బీఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీసు కమిషనర్ డాక్టర్ అనురాధ తెలిపారు. అంతేగాకుండా ముగ్గురు ఏసీపీలు, పది మంది సీఐలు, 27 మంది ఎస్.ఐలు, 67 మంది ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, 312 మంది కానిస్టేబుళ్లు మొత్తం 419 మందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# ఓటు ఎటువైపు?

- ఉపాధ్యాయుల, పట్టభద్రుల మద్దతెవరికి
- వారిని ప్రసన్నం చేసుకునేందుకు అష్టకష్టాలు పడ్డ అభ్యర్థులు
- పట్టభద్రులు, టీచర్లు ఓటుకు నోటు అమ్ముకోవడంపై పలువురు విస్మయం



**మెదక్ ప్రతినిధి, ఫిబ్రవరి 26 (సిరి న్యూస్):** ఉమ్మడి మెదక్, కరీంనగర్, నిజామాబాదు, ఆదిలాబాద్ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికలు గురువారం జరగనున్నాయి. బుధవారం వరకు ప్రధాన పార్టీలు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు మందు, విందు, నగదులతో ఎర వేశారు. మంగళవారం నాడు ప్రచారం చివరి రోజు కావడంతో మెదక్ జిల్లా కేంద్రంలో రైస్ మిల్ అసోసియేషన్లో అధికార పార్టీ టీచర్లకు, పట్టభద్రులను భారీగా నగదు పంపిణీ చేసినట్లు తెలుస్తోంది. రెండు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల స్థానానికి 56 మంది, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి 15 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ బరిలో లేకపోవడంతో జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ లతో పాటు బిఎస్పిలు జోరుగా ప్రచారాన్ని నిర్వహించాయి. తమకేమి తక్కువ కాదంటూ స్వతంత్ర అభ్యర్థులు సైతం తమ ప్రచారాలతో పాటు మందు, విందులతో ఓటర్లను ముంచెత్తారు. గెలుపు కోసం ఎవరి ప్రయత్నం వారు చెయ్యడం సర్వసధారణం. కానీ విద్యావంతులైన ఉపాధ్యాయ, పట్టభద్రులు డబ్బులు తీసుకోవడం సామాన్యులు సైతం అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఓటును అమ్ముకొని హక్కులు కావాలంటే ఎలా వస్తాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. శాసన మండలికి పంపే వ్యక్తి తమ కోసం నిలబడి పోరాడే వాడు కావాలి కానీ వారి స్వలాభం కొరకు ప్రభుత్వంతో లాభియింగులు చేసే వారుకాదని మేధావివర్గం ఓటరులు ఇట్టి విషయాన్ని గమనించాలని పలువురు సీనియర్ సిటిజన్ లు సూచిస్తున్నారు. ఇకనైనా నేటి ఎన్నికల్లో డబ్బులకు కాకుండా మనస్సాక్షికి కట్టుబడి తమ కోసం పాటుబడే అభ్యర్థికి పట్టం కట్టాలని దిశానిర్దేశం చేస్తున్నారు.

### మండలి ఎన్నికలకు సర్వం సిద్ధం..

మండలి ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ నియోజకవర్గాల్లో గురువారం ఎన్నికలు జరగుతుండటంతో ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేసింది. పోలీస్ బందోబస్త్‌తో పాటు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. కాగా ఇప్పటికే అన్ని పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది పయనమయ్యారు. ఈ రాత్రికి ఆయా కేంద్రాలకు సిబ్బంది చేరుకుంటారు. ఎన్నికల కోసం అధికారులను ప్రత్యేక పరిశీలకులుగా నియమించారు. గంట గంటకూ పోలింగ్ వివరాలను అన్ని కేంద్రాల వద్ద నుంచి తెప్పించేందుకు సిద్ధం చేశారు. ప్రైవేట్ విద్యా సంస్థలు, ఇతర కార్యాలయాల్లో పనిచేసే వారు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవకాశం కల్పించాలని యాజమాన్యాలకు ఆదేశాలిచ్చారు.

# ఏడుపాయల జనసంద్రం



## శివ నామస్మరణతో మారుమ్రోగిన ఆలయం

## లక్షల్లో తరలివచ్చిన భక్తులు

- అంగరంగ వైభవంగా జాతర ప్రారంభం
- దుర్గమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి దామోదర రాజనర్సింహ్మ
- కుటుంబంతో దర్శనం చేసుకున్న కలెక్టర్ రాహుల్ రాజ్
- నదిలో పుణ్యస్నానాలు ఆచరించి, మొక్కులు తీర్చుకున్న భక్తులు









**మెదక్ ప్రతినిధి / పాపన్నపేట, ఫిబ్రవరి 26(సిరిన్యూస్)** తెలంగాణ రాష్ట్రంలోనే పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల శ్రీ వనదుర్గాభవాని అమ్మవారి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా ఘనంగా కన్నుల పండుగగా ఉత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రిని పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు, ఈవో చంద్రశేఖర్ ఘన స్వాగతం పలికారు. మంజీరా నది పాయలలో ఏర్పాటు చేసిన శివుడు, లింగం, గోవుల భారీ సెట్టింగ్ వద్ద మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక పూజలు నిర్వహించి మూడు రోజులు జరిగే జాతర ప్రారంభించారు. రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో, సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... పాపన్నపేట మండల పరిధిలో గల ఏడుపాయల వనదుర్గ అమ్మవారి మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ క్రమంలో ఏడుపాయల్లో భక్తుల రద్దీ నెలకొందని జాతర సందర్భంగా వనదుర్గా భవాని మాత ప్రధాన ఆలయాన్ని, మండపాన్ని, ధ్వజస్తంభాన్ని రంగు రంగుల పువ్వులతో శోభాయమానంగా అలంకరించాలన్నారు. ఏడుపాయల మహా జాతర ప్రధానంగా మూడు రోజులు జరుగుతుందని రెండో రోజు జాతర వేడుకల్లో ప్రధాన ఘట్టమైన బండ్ల బోనాల ఊరేగింపు, మూడో రోజు ఆదివారం రథోత్సవం ఉంటాయన్నారు. ఈ మేరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకుగాను కలెక్టర్ నేతృత్వంలో సంబంధిత ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. తాగునీటి వసతి, టాయిలెట్లు, బస్సులు, హెల్త్ క్యాంప్లు, గజ ఈతగాళ్లు ఇలా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, నర్సాపూర్ నియోజక వర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కుటుంబ సమేతంగా కలెక్టర్ పూజలు..

రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఏడుపాయల జాతరను నిర్వహించడంతో ప్రభుత్వం తరపున మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు హాజరై అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించి ఏడుపాయల జాతర ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం మహా శివరాత్రి సందర్భంగా ఆలయ ముందు మంజీరా నదిలో ఏర్పాటు చేసిన శివలింగానికి ప్రత్యేక పూజలు, పాలాభిషేకం నిర్వహించారు. బుధవారం ఉదయం ఆలయంలో మంగళ వాయిద్యాలతో అమ్మవారికి అభిషేకాలు, సుప్రభాత సేవ, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించి ఉత్సవాలకు అంకుమర్పన చేశారు. ఆలయ గర్భాలయంలో ప్రధాన ఆర్చకుల ఆధ్వర్యంలో అమ్మవారికి ఉదయం అభిషేకం తదితర పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలను అమ్మవారికి అలంకరించి వివిధ రకాల పువ్వులతో అత్యంత వైభవంగా అమ్మవారిని అలంకరించారు. శ్రీ వన దుర్గాభవాని అమ్మవారికి వజ్ర వైడుర్యాలతో కలిగిన ముక్కుపోగును ధరించారు. బంగారు కిరీటం, మెడలో ముత్యాల హారం, బంగారు హారాలను వేశారు. గర్భాలయంలో అమ్మవారి పట్టువస్త్రంలో బంగారు ఆభరణాలతో దగదగలాడుతూ కోటి సూర్యప్రభ దీవకాంతుల నడుమ అమ్మవారు భక్త జనులకు దర్శనం కలిపించారు. వనదుర్గాభవాని అమ్మవారికి భక్తులు కుంకుమార్చన, విశేష పూజలు మరియు ఆలయ పూజారులు, వేద పండితులు గోషలతో ఆలయ పరిసర ప్రాంతాలు భక్త పరవశ్యంతో ఓలలాడుతున్నాయి. ఈ మహా శివరాత్రి జాతరకు రాష్ట్ర నలు మూలల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర తదీతర రాష్ట్రాలు నుండి భక్తులు భారీఎత్తున తరలివచ్చారు. ఉత్సవాల్లో భాగంగా వారం రోజులపాటు భక్తులు ఇక్కడే ఉండే విధంగా తగిన ఏర్పాట్లు చేసుకొని మేకలు, గొర్రెలతో కుటుంబ సమేతంగా ఏడుపాయలకు తరలివచ్చారు. మహాశివరాత్రి పురస్కరించుకొని భక్తులు సాయంత్రం వేళ మంజీరా నదిలో పుణ్య స్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఒక్కపొద్దులు విడిచారు. మహాశివరాత్రి ఉత్సవాలకు తరలివచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కార్యానిర్వహణ అధికారి ఏ చంద్రశేఖర్ తగిన సౌకర్యాలను కల్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్లు నగేష్ లు భక్తులకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటున్నారు. జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో డిఎస్పీ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఏడుపాయలకు వచ్చిన భక్తులకు సమాచార శాఖ ఆధ్వర్యంలో కళాబృందాలచే వివిధ రకాల ప్రొగ్రాంలు నిర్వహించారు.





# చుక్కగట్టు కొండపైకి పోటెత్తిన భక్తులు

- దట్టమైన అటవీ ప్రాంతంలోని శంకరున్ని దర్శించుకున్న భక్తులు
- శివలింగానికి ప్రత్యేక పూజలు
- పారిశ్రామిక వాడలో శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు

**గుమ్మడిదల, ఫిబ్రవరి 26 సిరి న్యూస్:** గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ పంచాయతీ పరిధిలో గల అటవీ ప్రాంతంలోని చుక్క గట్టు కొండపైన వెలసిన శివయ్యను భక్తులు దర్శించుకున్నారు. అది ఒక దట్టమైన అటవీ ప్రాంతం అక్కడ వెలిసిన శివలింగాన్ని కి పూజలు చేయడానికి భక్తులు తండోప తండాలుగా తరలివచ్చి పూజలు నిర్వహించారు .గత నాలుగు సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో దట్టమైన కీకారణ్యంలో చుక్క గట్టు గుట్టపై పెద్ద పుట్ట పక్కన ఉన్న శివలింగాన్ని ఏర్పాటు చేయడంతో ప్రతి శివరాత్రికి భక్తులు భారీగా తరలి వస్తున్నారు. అక్కడికి చేరాలంటేనే దట్టమైన అడవి ప్రాంతంతో భయంక రంగా ఉంటుంది కానీ ప్రస్తుతం అక్కడికి దారిని ఏర్పాటు చేయడంతో భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ ప్రాంతంలోనే బొంతపల్లి శ్రీ వీరభద్ర స్వామి విగ్రహం దొరికిన దని చరిత్ర చెబుతుంది. ఈ పూజా కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్ మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి రెడ్డి గారి అమ్మగారి ప్రవీణ్ రెడ్డి దాసరి ఆంజనేయులు యాదవ్ జగ్గారెడ్డి బాల్ రెడ్డి, కరెంట్ ఆంజనేయులు, బాలకృష్ణ, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

- పారిశ్రామిక వాడలో మహాశివరాత్రి

పారిశ్రామిక వాడలో హర హర మహాదేవ శంభో శంకర అంటూ మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని భక్తులు భారీ సంఖ్యలో శివయ్యను దర్శించుకున్నారు. ఆలయాలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. బుధవారం మహాశివరాత్రి పండుగ పర్వదినమును పురస్కరించుకుని గుమ్మడిదల బొంతపల్లి పారిశ్రామిక వాడలోని శివాలయాలను ఉదయం నుండే భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు సాయంత్రం ఉపవాస దీక్షలను విరమించారు. గుమ్మడిదల శివాలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ మద్దుల బాల్ రెడ్డి తన కమిటీ సభ్యులతో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



# మొగిలి వనంలో పోటెత్తిన భక్తులు

- ఘనంగా మహాశివరాత్రి వేడుకలు
- దర్శనానికి మూడు గంటల సమయం
- ఆలయంలో ప్రముఖుల పూజలు



**ఝరాసంగం ఫిబ్రవరి 26 సిరి న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో శైవ క్షేత్రాల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగం కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.బుధవారం తెల్లవారుజాము నుంచే దేవాలయానికి భక్తులు పోటెత్తారు. తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పరుగు రాష్ట్రాలైన కర్ణాటక మహారాష్ట్రకు చెందిన భక్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు.పార్వతి సమేత సంగమేశ్వర స్వామి వారి దర్శనానికి మూడు గంటల సమయం పట్టింది. భక్తులు అమృతగుండంలో స్నానాలు చేసి, అనంతరం గర్భగుడిలో గల పార్వతి సమేత సంగమేశ్వర స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.శివదీక్ష పరులు 41వ రోజులు పాటు భక్తి శ్రద్ధలతో చేపట్టిన శివదీక్ష విరమించి మొక్కలు చెల్లించుకున్నారు.

## స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు..

మహాశివరాత్రి సందర్భంగా సంగమేశ్వర స్వామి వారి జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి జి.భవాని చంద్ర,జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివ కుమార్,జహీరాబాద్ మాజీ ఎంపి బీబీ పాటిల్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఉజ్వల్ రెడ్డి, జహీరాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి చంద్రశేఖర్, టి.ఎస్.ఎస్.సి.సి.డి.సి మాజీ చైర్మన్ వై.నరోత్తం, కాంగ్రెస్ నాయకులు నిలం మధు ముదిరాజ్, ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అనంతరం గర్భగుడిలో గల శ్రీ సంగమేశ్వర స్వామి వారిని దర్శించుకుని రుద్రాభిషేకం నిర్వహించారు.జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్,కేతకి ఆలయ మాజీ చైర్మన్ నీల వెంకటేశం గుప్తా,మాజీ ఎంపీటీసీలు శంకర్ పటేల్,మహేందర్,శేఖర్ పటేల్,ఉదయ్ శంకర్ పాటిల్, అశ్విన్ పాటిల్,గాలెప్ప పటేల్,కే.మల్లయ్య స్వామి, బొగ్గుల సంగమేశ్వర్, నాగన్న సజ్జన్, శ్రీను పాటీల్ తదితరులు పాల్గొన్నారు.





# ఆ శంకరుడి దీవెనలు ప్రతిఒక్కరి పై ఉండాలి



- లయకారుడికి నీలం మధు ప్రత్యేక పూజలు
- సంగారెడ్డి ఫసల్వాదిలో జరుగుతున్న కోటి రుద్రాక్ష లింగార్చన కార్యక్రమంలో సతీసమేతంగా పాల్గొన్న నీలం మధు..



**సంగారెడ్డి, ఫిబ్రవరి 26 ( సిరి న్యూస్ ) :** ఆ సృష్టి లయకారుడు శంకరుడు అని, ఆయన దీవెనలతో ప్రతిఒక్కరు ఆయురారోగ్యాలతో జీవించాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటేస్టేడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.బుధవారం మహాశివరాత్రి పురస్కరించుకుని సంగారెడ్డి నియోజకవర్గం సంగారెడ్డి మున్సిపల్ పరిధిలోని ఫసల్వాది గ్రామంలో బ్రహ్మశ్రీ డాక్టర్. మహేశ్వర శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోటి రుద్రాక్షలింగార్చన కార్యక్రమంలో సతీసమేతంగా పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా కోటి రుద్రాక్ష లింగార్చన కార్యక్రమాన్ని చేపట్టి భక్తులలో ఆధ్యాత్మిక భావం ఉట్టిపడేలా కృషి చేస్తున్న మహేశ్వర సిద్ధాంతి గారి సేవలను కొనియాడారు. అర్ధనారీశ్వరుడు,పరమ శివుడిని కొలిస్తే సకల సమస్యలు పరిష్కరమవుతాయన్నారు. మహాశివరాత్రి పవిత్రమైన పండుగ అని, శివ పార్వతులు వివాహం జరిగిన రోజు అన్నారు. శివరాత్రి సందర్భంగా శివ ఆరాధన చేస్తూ శివ పార్వతుల కల్యాణంలో పాల్గొంటే అన్ని పాపాలకు ప్రాయశ్చిత్తం లభించి కోటి జన్మల పుణ్యం దక్కుతుందని ప్రజలు విశ్వసిస్తారని తెలిపారు,ఈ కార్యక్రమంలో ఉత్సవా నిర్వాహకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# కవితతో ఎమ్మెల్సీ అభ్యర్థి హరికృష్ణ భార్య భేటీ

**మెదక్, ఫిబ్రవరి 27 సిరి న్యూస్:** మెదక్‌నిజామాబాద్‌ఆదిలాబాద్‌కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ గెలుపు కోసం బీఆర్ఎస్ పార్టీ క్షేత్రస్థాయిలో కష్టపడుతున్నట్లు ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను ప్రసన్న హరికృష్ణ భార్య కలవడం హాట్ టాపిక్‌గా మారింది. వారిద్దరూ కలిసి దిగిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వేములవాడ రాజన్న సన్నిధిలో ఎమ్మెల్సీ అభ్యర్థి భార్య ప్రసన్న కవితను కలిశారు. వారిద్దరు కలిసి పూజల్లోనూ పాల్గొన్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని కోరగా కవిత సానుకూలంగా స్పందించినట్లు ప్రచారం జరుగుతోంది. కాగా, ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీసీలకు మద్దతు ఇవ్వబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక, తెలంగాణలోగురువారం జరుగుతున్న టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీ చేయడం లేదనే విషయం విదితమే. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఈ ఎన్నికల్లో తీవ్ర పోటీ పడుతున్నాయి. పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎన్నికలు జరగనున్నాయి.



# ఆరు నెలల నుండి నీటికి కటకట

- పట్టించుకోని అధికారులు
- స్థానికంగా ఉండని కార్యదర్శి
- విధులపట్ల నిరక్ష్యం వహిస్తున్నాడని స్థానికుల ఆరోపణలు

**కొల్చారం, ఫిబ్రవరి 26 సిరి న్యూస్ :** మండల కేంద్రమైన కొల్చారంలో 9వ వార్డులో గత ఆరు నెలల నుండి తీవ్ర మంచినీటి ఎద్దడి నెలకొంది ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శులు స్పందించడం లేదు. ఎంపీడీవో దృష్టికి తీసుకుపోయినా పట్టించుకోవడం లేదు. బోరుబావి ఉన్న సింగల్ ఫేస్ మోటర్ మార్చడానికి పంచాయతీ సెక్రటరీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. శివరాత్రి పండగ పర్వదినం సందర్భంగా తొమ్మిదవ వార్డు ప్రజలు ఇబ్బంది అవుతున్నారు. స్థానికంగా ఉండకుండా పంచాయతీ కార్యదర్శి సిద్దిపేట నుండి వారానికి ఒకసారి 15 రోజులకు రెండుసార్లు వస్తూపోతూ తన విధులను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎండాకాలం సమీపిస్తున్న రోజుల్లో త్రాగునీరు ఇంట్లో వివిధ అవసరాల నిమిత్తం వాడుకోవడానికి సమీపంలో నీరు లేకపోవడంతో దూర ప్రాంతాల నుండి. 200 కుటుంబాల ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. ఇట్టి విషయంపై అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని లేకపోతే జిల్లా కలెక్టర్‌కు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



# సిద్దిపేట వెంకన్న స్వర్ణోత్సవ వైభవం వెల్లివిరియాలి

- స్వర్ణోత్సవ వార్షిక బ్రహ్మోత్సవాలకు చిన్న జీయర్ స్వామికి ఆహ్వానం
- అందరూ సమన్వయంతో ఉత్సవాలను నిర్వహించాలి
- స్వర్ణోత్సవ వేడుకలకు లక్ష రూపాయల విరాళం
- సిద్దిపేట వెంకటేశ్వర స్వామి దేవాలయ స్వర్ణోత్సవ వార్షిక బ్రహ్మోత్సవాల పై సమీక్ష నిర్వహించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట, ఫిబ్రవరి 26 సిరి న్యూస్:** సిద్దిపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం 50 ఏళ్లు పూర్తయితున్న సందర్భంగా స్వర్ణోత్సవ వార్షిక బ్రహ్మోత్సవాలు వేడుకగా నిర్వహించాలాని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.. సిద్దిపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాల పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతు ఈ ఆలయం ఎంతో ప్రాచస్త్యం కలిగి ఉందని అంతే గౌరవం ఉండేల బ్రహ్మోత్సవాలు నిర్వహించాలాన్నారు.. 1971 లో పెద్ద జీయర్ స్వామి వారి కరకములచే ప్రతిష్ట జరిగిందని, అదే విదంగా 1991లో చిన్న జీయర్ స్వామి స్వహస్తాలచే ఆలయ గోపుర ప్రతిష్ట కార్యక్రమం జరిగిందన్నారు.. ఇప్పుడు కూడా అర్ధశాతబ్దపు ఉత్సవాలు శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి వారి చె జరగడం మన అదృష్టం ఇందులో భాగస్వామ్యం కావడం చాలా సంతోషంగా ఉందన్నారు.. ఈ వేడుకలు ఘనంగా అగంగరంగా వైభవం గా నిర్వహించాలని చెప్పారు.. అందుకు అందరు సమన్వయం తో రాజకీయాలకు అతీతంగా జరిపించాలన్నారు..నాడు ఆలయ నిర్మాణం లో భాగస్వామ్యం అయిన కొమ్మ వెంకటేశం, జిల్లా వెంకటేశం, సోహన్ లాల్, పబ్బ చంద్రయ్య గారు ఉన్నారు వారి కుటుంబాలను, అదేవిదంగా 50 ఏళ్ల పాటు ఇందులో భాగస్వామ్యం అయిన ప్రతి ఒక్కరిని సన్మానం చేసుకోవాలన్నారు.. 5 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమం లో అందరూ భాగస్వామ్యం అయి బాధ్యత లు తీసుకోని చేయాలని చెప్పారు..సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించలన్నారు.చిన్న జీయర్ స్వామి పర్యవేక్షణ మే 21 వ తేదీన కళ్యానోత్సవమ్, 22 వ తేదీన మహా కుంభాభిషేకం జరుగుతుందన్నారు.. ఈ స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాలకు తన వంతు సహాయంగా రూ. లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు.. ఇలా అందరూ ముందుకు వచ్చి బృహత్కార్యం లో పాలు పంచుకోవాలన్నారు.

# ఆలయాల్లో ఆధ్యాత్మిక శోభ



## సంగారెడ్డిలో భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

**సంగారెడ్డి, ఫిబ్రవరి 26 ( సిరి న్యూస్ ):** సంగారెడ్డి పట్టణంలోని పలు దేవాలయాలు ఉదయం నుండి సాయంత్రం వరకు ఇంకా భక్తుల తోనే కిటకిటలాడాయి. కల్పగుర్లోని కాశీ విశ్వేశ్వరున్ని దేవాలయం ఉదయం నాలుగు గంటల నుండి, భక్తులతో కిటకిటలాడింది. భక్తులు ఓపికతో శివుని దర్శించుకున్నారు. సంగారెడ్డి పాత బస్టాండ్ సమీపంలో గల సంగమేశ్వర దేవాలయం ఉదయం నుంచి ఇప్పటివరకు భక్తులు క్యూ లైన్ లో నిలబడి దర్శనం చేసుకున్నారు.శివ నామస్మరణతో ఆలయాలు మారుమోగాయి. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గత రెండు మూడు రోజులుగా ఏర్పాటు చేయడంతో భక్తులకు ఎలాంటి ఆటంకం జరగకుండా మహాశివరాత్రి సందర్భంగా భక్తులు ఆ మహా శివుని దర్శించుకుని పులకించిపోయారు. మరోవైపు జ్యోతిర్వాస్తు విద్యాపీఠం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తుల సందడి కొనసాగింది. డాక్టర్, మహేశ్వర శర్మ సిద్ధాంతి పర్యవేక్షణలో అత్యంత భక్తిశ్రద్ధలతో, అక్కడికి వచ్చిన భక్తులకు, రుద్రాక్షలు ఇచ్చి ఆశీర్వచనాలు అందిస్తున్న శ్రీ విద్యాపీఠం, వ్యవస్థాపకులు డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి. కోటి, 8..లక్షల శివలింగాన్ని దర్శించుకోవడానికి దూర ప్రాంతాల నుండి సైతం, ఫసల్వాదిలోని జ్యోతి వాసి విద్యాపీఠంలో నెలకొల్పిన శివలింగాన్ని దర్శించుకోవడానికి భక్తులు ఓపికతో శివుని దర్శించుకున్నారు.







## నేడు సెలవుదినంగా ప్రకటించాలి

**సంగారెడ్డి, ఫిబ్రవరి 26 ( సిరి న్యూస్ )** ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ప్రైవేట్ కంపెనీలకు , ప్రైవేటు సంస్థలలో పనిచేస్తున్న పట్టభద్రులు ఓటు సద్వినియోగం చేసుకునే విధంగా గురువారం సెలవు దినం ప్రకటించాలని కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏఓ) పరమేశ్ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పోచారం రాములు, వెంకట నరసింహారెడ్డి జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయకుమార్ పాల్గొన్నారు



# తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టు

### మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యేహరీశ్ రావు

**ప్రత్యేక ప్రతినిధి, సిరి న్యూస్ ::**
తెలంగాణ వర ప్రదాయిని కాళేశ్వరం అని, ప్రాజెక్టు కూలిందని ప్రచారం చేస్తున్న మూర్ఖులకు గలగలా పొలాల్లో పారుతున్న నీరే సాక్ష్యం అని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలం విఠలాపూర్ రంగాయ్ పల్లి గ్రామాల వద్ద కాలువ లోకి మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు నీళ్ళు వదిలారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ... కాళేశ్వరం కూలిందని ప్రచారం చేస్తున్న మూర్ఖులకు గలగలా పొలాల్లో పారుతున్న నీరే సాక్ష్యం అని.. ఇప్పటికైనా కళ్లు తెరవాలన్నారు. హైద్రాబాద్ లోనో లేక గాంధీ భవన్ లోనో కూర్చొని మాట్లాడటం కాదు, పల్లెల్లోకి వచ్చి గోదావరి జలాలను చూసి మేల్కోవాలన్నారు. బంగారం లాంటి పంటలు పండుతున్నాయి. సిద్ధిపేట, యాదాద్రి, మెదక్ సహా తెలంగాణకు కాళేశ్వరం వర ప్రదాయిని అన్నారు. కాళేశ్వరమే లేకుంటే పంటలు పండేవి కావు, బోరు బావుల్లో చుక్క నీరు ఉండేవి కావు, బంగారం లాంటి పంటలు పండుతున్నాయంటే కాళేశ్వరం వల్ల, కేసీఆర్ కృషి వల్లే అది సాధ్యమైందన్నారు. రంగనాయక్ సాగర్, కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్, అనంత గిరి ఇవన్నీ కాళేశ్వరంలో భాగం కావా?. కాళేశ్వరం కూలిందని దొంగ మాటలు ఎలా చెబుతున్నారు. 14 నెలల కాంగ్రెస్ పాలనలో నాలుగు ప్రాజెక్టులు కుప్ప కూలాయి.. ఖమ్మం జిల్లాలో పెద్ద వాగు, నల్లగొండ జిల్లాలో సుంకిశాల, పాలమూరులో వట్టెం పంప్ హౌజ్, నిన్నగాక మొన్న ఎస్ ఎల్ బీ సీ అంత పెద్ద కాళేశ్వరంలో ఒక్క పిల్లర్ కుంగితే రాజకీయం చేసారు. ఇప్పటికైనా బాగు చేయండి, పొలాలకు సాగు నీరు ఇవ్వాలన్నారు.

మూసీకి, గండిపేటకు మల్లన్న సాగర్ నుంచి నీళ్లు ఇస్తా అంటున్నావు... ఆ నీళ్లు గోదావరి నీళ్లు కాదా, కాళేశ్వరం నీళ్లు కావా అని ప్రశ్నించారు. దోకేబాజ్ మాటలు ఇకనైనా బందు చేయి రేవంత్ రెడ్డి కాళేశ్వరంలో ఒక్క పిల్లర్ కుంగితే బీఆర్ఎస్ తప్పు చేసింది అన్నవు మీ పాలనలో నాలుగు కుప్ప కూలినయి కదా అన్నారు. ఇదైతే దేవుని మహత్యం అట, ప్రకృతి వైపరీత్యం అనడం సిగ్గుచేటన్నారు. మీకో నీతి, మాకో నీతా.. ఒక్క పిల్లర్ కుంగితే లొల్లి పెట్టారు, మీయి అయితే మొత్తం కుప్ప కూలినయి. కాళేశ్వరం దండగ కాదు, పండుగ అని రైతులందరు చెబుతారు అన్నారు. పొలాల మధ్య నిలబడి మాట్లాడుతున్నా, ఈ నీళ్లన్నీ కాళేశ్వరం వల్లే సాధ్యమైంది. కేసీఆర్ వల్లే సాధ్యమైంది. అంతకుముందు కరెంట్ లేదు, నీళ్లు లేదు,రెండు పంటలు పండుతున్నయి అంటే కాళేశ్వరం వల్లే అన్నారు. ఇప్పటికైనా మరమ్మతులు చేసి చిట్ట చివరి భూములకు కూడా నీళ్లు ఇవ్వాలన్నారు.



## కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

**మనోహరాబాద్, ఫిబ్రవరి 26 సిరి న్యూస్** గురువారం జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించాలని మనోహరాబాద్ మాజీ సర్పంచ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిటుకుల మహిపాల్ రెడ్డి పట్టభద్రులను కోరారు. బుధవారం మండల కేంద్రమైన మనోహరాబాద్ లో మహిపాల్ రెడ్డి తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, సొసైటీ డైరెక్టర్ జావిద్ పాషా, నాయకులు నాగరాజు గౌడ్, శంకర్, ఇర్ఫాన్ తదితరులు పట్టభద్రులను కలుసుకొని ఓటు వేయాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పై పట్టభద్రులకు వివరించారు.



## మాచవరంలో మహాశివరాత్రి వేడుకలు

**మెదక్ రూరల్, ఫిబ్రవరి26 సిరి న్యూస్** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మాచవరం శివాలయం, మాంబోజిపల్లి కొయ్య గుట్టమల్లన్న ఆలయంలో శివరాత్రి వేడుకలు వైభవంగా జరిగాయి. కోరిన కోర్కెలు తీర్చుతూ.. భక్తులకు కొంగుబంగారాన్ని అందిస్తున్న మల్లన్న స్వామి,మహాశివుడిని హర హర మహాదేవ.. అంటూ నీలకంఠ స్వామిని భక్తి ప్రపత్తులతో కొలిచేందుకు చిన్నా, పెద్ద అందరూ బుధవారం తెల్లవారుజామున స్నానాలు చేసి ఆదిదంపతులను దర్శించుకునేందుకు శివాలయాలకు క్యూ కట్టారు. ఆలయాలను విద్యుద్దీపాల అలంకరణలతో అందంగా ముస్తాబు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు, హరికథలు, భజనలు, సంకీర్తలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారి రాజు, మల్లన,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పండ్ల పంపిణీ

**అందోల్, ఫిబ్రవరి 26 సిరి న్యూస్ అందోల్-జోగిపేట మున్సిపల్ పరిధిలో 15,17వ వార్డులో మహాశివరాత్రి సందర్భంగా చిట్టిబాబు ఆధ్వర్యంలో ప్రతి ఇంటింటికి పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చోటు ఖాన్, కాలేద్, సోయల్, అడ్డు, యాదల్, తదితరులు పాల్గొన్నారు.**

## రాజరాజేశ్వరి ఆలయంలో పండ్ల పంపిణీ



**అందోల్, ఫిబ్రవరి 26 సిరి న్యూస్ :** అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో 12వ వార్డ్ లో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో మాజీ కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు నాని ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఉపవాసాల చేస్తున్న భక్తులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాగులపల్లి దశరథ్, డాకురి పాపయ్య, అల్లే రాకేష్, ఉలువల నాని, డిజె శ్రీనివాస్, డాకూరి రాకేష్ పాల్గొన్నారు,

## అయోధ్య రామయ్యను దర్శించుకున్న బండారి గంగాధర్



**శివంపేట్ ఫిబ్రవరి 26 (సిరి న్యూస్ ):** మెదక్ జిల్లా బీసీ రాష్ట్ర నాయకులు ప్రముఖ సంఘ సేవకులు, సేవా రత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్ మహాశివరాత్రి పర్వదినం రోజున ఉత్తరప్రదేశ్ లో కొలువుదీరు నటువంటి అయోధ్య బాల రామయ్య ను దర్శించుకున్నారు.

## భక్తులకు పండ్ల పంపిణీ

**ఝరాసంగం ఫిబ్రవరి 26 సిరి న్యూస్:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కేతకి బ్రహ్మోత్సవాల సందర్భంగా దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయానికి తరలివచ్చిన భక్తులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కప్పాడు మాజీ ఎంపీటీసీ మహేందర్ ఆలయ ఆవరణలో పండ్లు పంపిణీ చేశారు.



## హనుమాన్ కాలనీవాసులకు నీటి సమస్య

**చిలిపిచెడ్ ఫిబ్రవరి 26 ( సిరి న్యూస్):** చిలిపిచెడ్ మండలం చండూరు గ్రామంలో హనుమాన్ కాలనీ వాసులకు నీటి సమస్య ఏర్పడింది గత మూడు రోజుల నుంచి నీళ్లు రాక కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు గ్రామంలో శివరాత్రి పండుగ సందర్భంగా ఇక్కడ మూడు రోజులపాటు జాతర జరుగుతుంది. జాతర సమయంలో నీటి సమస్య రావడం చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అధికారులు పట్టించుకోవడం తో కాలనీ వాసులు నీళ్లు సరాపర చేసే వ్యక్తిని అడగగా బోర్లు తక్కువగా పోస్తున్నాయి. కనుక వాటర్ ట్యాంక్ సరిగ్గా నిండడం లేదని చెప్తున్నారు. కానీ ఒక కాలనీ వాసులకు ఎక్కువగా వాటర్ సరఫరా చేసి హనుమాన్ కాలనీకి సరిగా నీటి సరఫరా చేయకపోవడంతో ఈ సమస్య ఏర్పడుతుందని కాలనీ వాసులు అంటున్నారు. ఎండ కాలం రాక ముందుకి గ్రామంలో నీటి సమస్య రావడంతో మునుముందు నీటి సమస్య ఇలా ఉంటుందో అని ఆందోళన చెందుతున్నారు అధికారులు చొరవ తీసుకొని కాలనీలో నీటి సరఫరా జరిగేవిధంగా చూడాలని కోరుచున్నారు.

# ప్రజాసేవకే మా కుటుంబం అంకితం



- బొల్లారం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రోజా బాల్ రెడ్డి

**ఐడిఏ బొల్లారం, ఫిబ్రవరి 26 సిరి న్యూస్ :** ప్రజా సేవకే మా కుటుంబం అంకితమని బొల్లారం మున్సిపల్ మాజీ చైర్మన్ కోలన్ రోజా బాల్ రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ లో మాజీ కౌన్సిలర్ శైలజ పుండరీకం ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సుమారు గత 25 సంవత్సరాలుగా మా కుటుంబాన్ని మీరంతా ఆదరిస్తున్నారని బొల్లారం ప్రజలకు రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ఐదు సంవత్సరాల మున్సిపల్ పరిపాలనలో ఎలాంటి ఇబ్బందులు కలిగినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని మీ సేవలో పాలు బాగస్తునిగా అందుబాటులో ఉంటానని తెలిపారు. మాజీ జెడ్ పి టి సి కోలన్ బాల్ రెడ్డి మాట్లాడుతూ మీ అందరి ఆశీస్సులతో బొల్లారంని గ్రామపంచాయతీగా ఉన్నదానిని మేజర్ గ్రామపంచాయతీగా తర్వాత మున్సిపాలిటీగా మా కుటుంబానికి అవకాశం కల్పించినందుకు ఎంతగానో సేవ చేసామన్నారు. మాజీ ఎపిపి కోలన్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో సమస్యల పరిష్కారానికి అహర్నిశలు సాయి శక్తుల కృషిచేసి బొల్లారాన్ని శక్తివంచన లేకుండా అభివృద్ధి చేశామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వి. హనుమంత్ రెడ్డి, సాయి కిరణ్ రెడ్డి, సంధ్యా జైపాల్ రెడ్డి, సరితా రెడ్డి, శ్రీకాంత్ యాదవ్ వీరప్ప యాదవ్ తదితరులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## నేడు జరిగే ఎమ్మెల్సీ పోలింగ్‌కు సర్వం సిద్ధం

**మనోహరాబాద్ , ఫిబ్రవరి 26 సిరి న్యూస్:** నేడు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేశామని తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. మండలంలో 389 మంది ఓటర్లు ఉన్నారన్నారు. ఇందులో టీచర్లు 33 మంది, గ్రాడ్యుయేట్లు 356 మంది ఉన్నారని తెలిపారు. గురువారం జరిగే టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లను ఆయన కోరారు. మండల కేంద్రమైన మనోహరాబాద్ లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

## ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు



**హత్నూర, ఫిబ్రవరి 26 సిరి న్యూస్:** మండల వ్యాప్తంగా ఘనంగా మ హాశివ రాత్రి ప ర్వదినాన్ని పుర స్కరించుకొని బుధవారం నాడు శివాలయాల్లో అభిషేకాలు నిర్వహించారు. కాసాల గ్రామంలో కొలువై ఉన్న కాశీ విశ్వేశ్వర శివలింగాన్ని తహసిల్దార్ పరువిన్ షేక్ దర్శించుకున్నారు. పరిసర ప్రాంతాలను పరిశీలించి ఆలయానికి తన వంతు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు .అనంతరం గ్రామంలోని గణపతి, వీరాంజనేయస్వామి , పోచమ్మ ఆలయలను సందర్శించుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు . ఉపవాసం ఉన్న భక్తులకు ఫలహారాలు అందజేశారు.

# వైభవంగా రామలింగేశ్వర స్వామి జాతర

**చిలిపిచెడ్ ఫిబ్రవరి 26 (సిరి న్యూస్):** మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా శైవక్షేత్రాలు శివనామస్మరణలతో మార్మోగుతున్నాయి. చండూరు గ్రామంలో రామలింగేశ్వర స్వామి దేవాలయం శాలివాహన శకంలో అనాటి సర్వేజనా చక్రవర్తి భూలోకమల్ల మహారాజు స్వయంభు రామలింగేశ్వర ఆలయాన్ని నిర్మించినట్లు చరిత్ర చెబుతుంది. ఆనాటి పరిపాలన దీషులు రామేశ్వర దేవాలయంగా నామకరణం చేసినప్పటికీ రానురాను ప్రస్తుతం శ్రీ రామలింగేశ్వర దేవాలయము గా పిలువబడుతుంది ఈ దేవాలయం నిర్మించి సుమారు 900 సంవత్సరాలు పూర్తి అయినది ఈ దేవాలయంలో బుధవారం భక్తులు అభిషేకాలు, సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. గ్రామంలో రామలింగేశ్వర స్వామి జాతర నాలుగు రోజుల పాటు జరుగుతుంది మొదటి రోజు, అభిషేకాలు, శివపార్వతుల కళ్యాణం రెండవ రోజు బండ్ల ఊరేగింపు ,అన్నదాన కార్యక్రమం, మూడవరోజు రథోత్సవం,పాశి బండ్ల ఊరేగింపు, నాలుగవ రోజు లంకా దహనం ఉంటుంది. జాతరకు వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి రామలింగేశ్వర స్వామిని దర్శనం చేసుకుంటారు మూడవరోజు రాత్రి 9 గంటలకు రథోత్సవం లో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారు.



**ఎమ్మెల్సీ శేరి ప్రత్యేక పూజలు**

**మెదక్ టౌన్ ఫిబ్రవరి 26 (సిరి న్యూస్):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి దంపతులు సిద్ధిరామేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.హవేలీ ఘనపూర్ మండలం ముత్తాయి కోట సిద్ధి రామేశ్వర స్వామి శివాలయం ఎంతో ప్రాశస్తం పొందింది.ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి దంపతులు శివరాత్రి సందర్భంగా ప్రతి సంవత్సరం స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహిస్తారు. శివరాత్రి సందర్భంగా ఆలయానికి వచ్చిన శేరి సుభాష్ రెడ్డి దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు, ప్రధాన పూజారి పూర్ణకుంభంతో స్వాగతం పలికి రుద్రాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# పకడ్బందీగా ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ





- ఒకరోజు ముందే ఎన్నికల సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది
- స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి
- కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ ప్రతినిధి, ఫిబ్రవరి 26 (సిరి న్యూస్):** నేడు జరుగనున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం నాడు ఐడిఓసి కార్యాలయంలో సిబ్బందికి ఎన్నికల సామాగ్రిని అందజేసి మధ్యాహ్నం వరకు పోలింగ్ కేంద్రాలకు పంపారు. అంతకుముందు పోలింగ్ అధికారులకు పూర్తి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల నిర్వహణలో ఓటర్లు స్వచ్ఛందంగా, స్వేచ్ఛగా, పారదర్శకంగా ఓటు హక్కు వినియోగానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక పీ.ఓ తో పాటు ముగ్గురు ఓ.పీ.ఓల చొప్పున మొత్తం నలుగురు అధికారులతో కూడిన బృందం పోలింగ్ ప్రక్రియను జరిపిస్తుందని తెలిపారు. పోలింగ్ ముగిసిన వెంటనే బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత నడుమ కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ కు చేర్చడం జరుగుతుందన్నారు. పోలింగ్ ను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ తగు సిబ్బందికి సూచనలు చేశారు ఈ కార్య క్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవోలు జయచంద్రా రెడ్డి, మహిపాల్ రెడ్డి, డిఇఓ రాధా కిషన్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి సం బంధిత పోలింగ్ నిర్వహించే సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలు





**మనోహరాబాద్ /సదాశివ పేట /వెల్దుర్తి, ఫిబ్రవరి 26. సిరి న్యూస్ :** మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని చెట్ల గౌరారం గ్రామ శివారులో ఉన్నచల్మనాయగుట్టలోవెలసినశివపార్వతులకు ఉమ్మడి మండల సొసైటీ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి దంపతులు ఘనంగా పూజ నిర్వహించారు. సొసైటీ చైర్మన్ వెంట నిర్వాహకులు శ్రీహరి గౌడ్, నరేన్‌రెడ్డి,బక్క రమేష్‌పాల్గొన్నారు.

**సదాశివ పేటలో..**


**సదాశివపేట :** శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించేందుకు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పట్టణంలోని ఈశ్వర మార్కండేయ మందిరం, రామలింగేశ్వరమందిరం, శంభు లింగేశ్వర మందిరం, భ్రమరాంబ సమేత మల్లికార్జున ఆలయం.,చెన్నబసవేశ్వర.ఎడ్లబజార్ బసవేశ్వర మందిరం, శ్రీ సంగమేశ్వర మందిరం ఆలయ కమిటీ భక్తబృందంఆధ్వర్యంలోఉదయంఐదు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు లింగానికి రుద్రాభిషేకం బిల్వార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. నంది కంది లోని రామలింగేశ్వరస్వామిదేవాలయంలోఉపవాస దీక్షలోఉన్నభక్తులకురాచర్లవిజయభాస్కర్‌రెడ్డి, రఘువీరా రెడ్డి, వెంకట్రాంరెడ్డి, ప్రవీణ్ గౌడ్, శివరాం, ఈశ్వరప్ప, సతీష్, వీరన్న, సాయిరాం ఆధ్వర్యంలో ఉచిత పండ్ల పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి మహాశివరాత్రి పర్వదినాన భక్తులకు ఉచిత పండ్ల పంపిణీ నిర్వహిస్తున్నామని, శ్రీరామలింగేశ్వర స్వామివారి దయవల్ల ప్రతి సంవత్సరం ఉచిత పండ్లకార్యక్రమాన్నిచేపడతామనితెలిపారు.

-సదాశివపేటలోని ఈశ్వర మార్కండేయ మందిరంలో సదాశివపేట పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ పిల్లోడి జయమ్మ, మాజీ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఉపవాస దీక్షలో ఉన్న భక్తులకు పండ్లుపంపిణీచేశారు.

**వెల్దుర్తిలో...**

మహాశివరాత్రిసందర్భంగావెల్దుర్తిమండల పరిధిలోని పలు శైవ క్షేత్రాలు శివనామస్మరణతో మారుమ్రోగుతున్నాయి.బస్వాపూర్‌గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో గల పుట్టు లింగానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకాలు నిర్వహించారు.కుక్కునూరుగ్రామానికిచెందిన ఆగం రవీందర్ గౌడ్ ఉపవాసం ఉన్న భక్తులకు అందరికీ పండ్లు ప్రసాదంగా అందించారు అంతేకాక మండలంలోని పలు గ్రామాలలోని శివాలయాల లో స్థానికులు హాజరై ప్రత్యేక పూజల్లో నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు దేవాలయాలకు పోటెత్తారు. శివలింగానికి అభిషేకం నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.





# ఉమామహేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు



**శివంపేట్, ఫిబ్రవరి 26 సిరి న్యూస్:** శివంపేట్ మండల కేంద్రంలోని శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో ప్రతి సంవత్సరం నిర్వహించే శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉమామహేశ్వర స్వామి వారికి ఉదయం రుద్రాభిషేకం, అష్టోత్తర శతనామార్చన, ఆంజనేయ స్వామి వారికి చందన మహా పూజ, పార్వతి అమ్మవారికి కుంకుమార్చన తదితర కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో గ్రామ రాజ పురోహితులు శాస్త్రుల వామన శర్మ నటరాజ శర్మ రాధాకృష్ణ శర్మ, సుబ్రహ్మణ్య శర్మ తదితరుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించబడినాయి. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్మాణ కర్తలు పబ్బా రమేష్ గుప్తా దంపతులు,తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా దంపతులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సోమేశ్వరుడికి నాగాభరణం, గోముఖదార బహూకరణ



**శివంపేట్ ఫిబ్రవరి 26 (సిరి న్యూస్):** శివ్వంపేట మండలం గూడూరు గ్రామంలో ఉన్న అతి పురాతన దేవాలయమైన విఘ్నేశ్వర పార్వతి సహిత సోమేశ్వర స్వామి దేవాలయం గత కొన్ని నెలలుగా దిన దినంగా అభివృద్ధి చెందుతూ పొవర్ధమవుతుంది. ఇదే గ్రామానికి చెందిన దివంగత నాయకులు పెద్దగౌని అంజమ్మ లింగయ్య గౌడ్ దంపతుల పెద్ద కుమారుడు, ప్రముఖ హైకోర్టు న్యాయవాది, శ్రీ గురుపీఠం వ్యవస్థాపక చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతులు వారి సంపాదన కొంత భాగాన్ని ఈ దేవాలయం అభివృద్ధి కోసం వినియోగిస్తున్నారు. అందులో భాగంగానే గత పక్షం రోజుల క్రితం లలితా త్రిపుర సుందరి, అలాగే పార్వతి పరమేశ్వరుల, గణపతి దేవతామూర్తుల భారీ చిత్రపటాలను అందజేశారు. అందులో భాగంగానే మంగళవారం మాఘ బహుళ త్రయోదశినీ పురస్కరించుకొని దేవాదిదేవుడైన పరమేశ్వరుడికి పంచలోహ సహిత నాగభరణం అలాగే గోముఖ దారలను వారి సొంత ఖర్చులతో తయారు చేయించి దేవాలయానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రుల రాజశేఖర శర్మ, భక్తులు తదితరులు ఉన్నారు.

# ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తా



- బిఆర్ఎస్ ప్రభుత్వంలో రూ.39లక్షల మంజూరు చేశాం
- శివుడు అనుగ్రహం, కెసిఆర్ కృషితో ఈ ప్రాంతం సస్యాశ్యామలం
- బుగ్గ రాజేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట, ఫిబ్రవరి 26 సిరి న్యూస్:** వుణ్ణి అభిషేకిస్తే గొప్ప ముక్తి,భవిష్యత్ ఎంతో మంచి జరుగుతుందని మాజీ మంత్రి హరిశ్ రావు అన్నారు. మహా శివరాత్రి సందర్భంగా సిద్దిపేట జిల్లా నారాయణ రావు పేట మండలంలోని ప్రముఖ బుగ్గ రాజేశ్వర్ స్వామి టెంపుల్ లో ప్రత్యేక పూజలు చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివరాత్రి కి ఒక ప్రత్యేకత ఉందన్నారు. శివరాత్రి అంటే చెంబెడు నీళ్లు,బిల్వ పత్రం ఉంటే చాలు శివున్ని భక్తితో ఆరదిస్తే ముక్తి లభిస్తుందన్నారు. పేదలు, ధనికులు లేరు అందరు సమానంగా స్వామి కి అభిషేకం చేసే గొప్ప పండగ శివరాత్రి అన్నారు. శివుడు, కెసిఆర్ కృషి తో ఈ ప్రాంతం సస్యాశ్యామలం అవుతుందన్నారు. ఆ పరమేశ్వరుని దయతో కాళేశ్వరం నీళ్లు మన ప్రాంతం కు తెచ్చింది కెసిఆర్ అన్నారు. కాళేశ్వరం జలాలు లేకుంటే ఈ సమయం లో నీళ్లు ఉండేనా అని ప్రశ్నించారు.బుగ్గ రాజేశ్వర ఆలయం కు గత ప్రభుత్వం లో 39 లక్షలు మంజూరు చేసుకున్నాము..ఆలయం దినదినాభివృద్ధి జరుగుతుంది.. ఆలయ అభివృద్ధి కి మరింత కృషిచేస్తానన్నారు.

## కేతకీ సంగమేశ్వరస్వామిని దర్శించుకున్న ఖేడ్ ఎమ్మెల్యే దంపతులు





**నారాయణఖేడ్, ఫిబ్రవరి 26 (సిరి న్యూస్):** ఝరాసంఘం మండల పరిధిలోని సుప్రసిద్ధ దేవాలయం ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి వారిని శివరాత్రి సందర్భంగా ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, అనుపమ దంపతులు, వారి సోదరులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సుధాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి అభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులకు ఆలయ ప్రధాన అర్చకులు వారిని ఘనంగా శాలువాలతో సన్మానించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు భోజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దిలీప్ రెడ్డి, ఆలయ అధికారులు, ఝరాసంఘం మండల కాంగ్రెస్ నాయకులు,భక్తులు పాల్గొన్నారు.

**కొల్చారంమండలంలో..**

**కొల్చారం, ఫిబ్రవరి 26 సిరి న్యూస్ :** కొల్చారం మండల పరిధిలోని మండల కేంద్రమైన కొల్చారం,రంగంపేట,వరిగుంతం, చిన్నగనాపూర్, పైతర తదితర గ్రామాలలో మహాశివరాత్రి పురస్కరించుకుని ప్రజలు భక్తిశ్రద్ధలతో శివాలయాల వద్ద ప్రత్యేకపూజలను నిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రమైన వీరభద్ర భద్రకాళి రుక్మిణి విఠలేశ్వర విఘ్నేశ్వర శ్రీ ఆంజనేయస్వామి సంహిత ఆలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. సాయంకాలం ఆలే ఆవరణలో వీరభద్ర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు పూజల్లో ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు, గ్రామప్రజలు పాల్గొన్నారు

## శివయ్య సేవలో అడిషనల్ కలెక్టర్ నగేష్





**మెదక్ టౌన్/సిద్దిపేట, ఫిబ్రవరి 26 (సిరి న్యూస్):** మహా శివరాత్రిని పురస్కరించుకొని హవెళి ఘనపూర్ మండల పరిధిలో గల ముత్తయ్య కోట సిద్ధిరామేశ్వర స్వామి ఆలయంలో అదనపు కలెక్టర్ నగేష్ ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ జిల్లాలో ముత్తయ్య కోట సిద్ధిరామేశ్వర స్వామి ఆలయం పురాతనమైనదని అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ కు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు.

**చింతమడకలో కల్వకుంట్ల వంశీధర్ రావు ప్రత్యేకపూజలు**

సిద్దిపేట జిల్లా చింతమడక గ్రామంలోని పురాతన శివాలయంలో కెవిఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయ కులు కల్వకుంట్ల వంశీధర్ రావు పాలాభి షేకం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివుడి ఆశీస్సులు అందరిపై ఉండాల న్నారు. కార్యక్రమంలో చింతమడక గ్రామ ప్రజలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాశీనాథ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే



**నారాయణఖేడ్ ఫిబ్రవరి 26 (సిరి న్యూస్):**నారాయణఖేడ్‌లోని ప్రసిద్ధ పురాతన ఆలయం శ్రీ కాశీ విశ్వనాథ్ ఆలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి, వారి కూతురు టిఆర్ఎస్వి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శ్రేయ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ,బిఆర్ఎస్ మండల పార్టీ యువత అధ్యక్షులు మచ్చేందర్, తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్, డైరీని ఆవిష్కరణ



**నారాయణఖేడ్ ఫిబ్రవరి 26 (సిరి న్యూస్):** నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి, భారత రాష్ట్ర సమితి క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వారి కూతురు టిఆర్ఎస్వి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శ్రేయ రెడ్డి, మాజీ జడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్,టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజాగౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ యువత అధ్యక్షులు మచ్చేందర్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, తదితరులు ఉన్నారు.


## ఎంపీ,మాజీ మంత్రి ప్రత్యేక పూజలు

### ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్



**నారాయణఖేడ్ ఫిబ్రవరి 26 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని ఝరాసంఘం శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయంలో బుధవారం నిర్వహించిన పూజల్లో మాజీ మంత్రి చంద్రశేఖర్తో కలిసి ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అమృత పుష్కరణలో జల లింగానికి పూజలు నిర్వహించి దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కేతకీ సంగమేశ్వర గర్భాలయంలో రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎంపీ కి ఘన స్వాగతం పలికారు. పూజారులు వేద మంత్రాలతో వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు హనుమంతరావు పాటిల్, ఆలయ ఈవో రుద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొప్పోల్ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా



- కొప్పోల్‌కు బీటీ రోడ్డు మంజూరు..
- త్వరలో టెండర్ ప్రక్రియ
- ఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి
- స్వామివారిని దర్శించుకున్న సంజీవరెడ్డి దంపతులు

**పెద్ద శంకరంపేట, ఫిబ్రవరి 26 (సిరి న్యూస్):** మండల పరిధి లోని కొప్పోల్ ఉమా సంగమేశ్వర ఆలయ అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్టోళ్ల సంజీవరెడ్డి అన్నారు. బుధవారం దక్షిణ కాశీగా పేరుగాంచిన కొప్పోల్ ఉమా సంగమేశ్వర లయంలో జాతర ఉత్సవాల సందర్భంగా స్వయంభులింగంగా వెలసిన శివలింగానికి ఖేడ్ ఎమ్మెల్యే జీవరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు ఎమ్మెల్యే దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఎంఎల్ఏ స్వామి వారిని దర్శించుకున్నారు . ఆనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖేడ్ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురా రోగ్యాలతో విలసిల్లాలని ప్రత్యేక జలు నిర్వహించినట్లు చెప్పారు. కొప్పోల్ ఆలయం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, కొప్పోల్ దేవాలయానికి బీటీ రోడ్డు మంజూరయిందని, మండలంలో మొదటి ప్రాధాన్యతగా తీసుకొని టెండర్లకు ఆహ్వానించి పనులు ప్రారంభం చేసి త్వరలో బీటీ రోడ్డు పనులు పూర్తి చేస్తామన్నారు. అనంతరం కొప్పోల్ ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపు, పోలీస్ క్యాంపు, రెవెన్యూ క్యాంపులను పరిశీలించి జాతర ముగిసే వరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు పూల మాలలు షాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పద్మ బాపిరాజు, రాజశేఖర్ రెడ్డి, శంకరయ్య, పరమేశ్వర్రెడ్డి, రాయిని మధు, నాయకులు నారాగౌడ్, సంగమేశ్వర్, సుభాష్‌గౌడ్, పెరుమాండ్లుగౌడ్, రాజేందర్ గౌడ్, సాయి రెడ్డి, రఘుపతి రెడ్డి తదితరులున్నారు.


# కేతకిని దర్శించుకున్న జిల్లా సెషన్ జడ్జి





**ఝరాసంగం ఫిబ్రవరి 26 సిరి న్యూస్:** మహాశివరాత్రి ని పురస్కరించుకొని బుధవారం శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయానికి సంగారెడ్డి జిల్లా సెషన్ కోర్ట్ జడ్జి జి.భవాని చంద్ర కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ముందుగా జడ్జికి ఆలయ రాజగోపురం ముందు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గర్భగుడిలోని పార్వతి సమేత సంగమేశ్వర స్వామికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఆవరణలోని కోరిన కోరికలు తీర్చే అదృష్ట లింగాన్ని దర్శించుకున్నారు. జడ్జికి ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి శివ రుద్రప్ప శాలువాతో సన్మానించారు.

# వైభవంగా మహాశివరాత్రి వేడుకలు





**చేగుంట /జిన్నారం, ఫిబ్రవరి 26 సిరి న్యూస్:** చేగుంట మండలంలో ఉన్న పలు గ్రామాలలో ఉన్న శివాలయం దగ్గర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహాశివ రాత్రి వేడుకలు వైభవంగా నిర్వహించారు. చేగుంట పట్టణ కేంద్రంలో ఉన్న శివాలయం వద్ద వివిధ పార్టీల జిల్లా, మండల నాయకులు, స్వామి వారిని దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆయా గ్రామాల ఆలయ కమిటీసభ్యులు, పోలీస్ లుఏర్పాట్లు చేశారు.

**శివ పార్వతుల పల్లకీ సేవ**

**జిన్నారం :** మండలంలో మహాశివరాత్రి ని పురస్కరించుకొని మండలంలో భక్తులు ఉపవాసంతో శివాలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. సాయంత్రం శివపార్వతుల పల్లకీసేవ శివాలయం గుట్ట వరకు శివనామస్మరణతో భక్తులు, గ్రామ ప్రజలు భజనలు, కీర్తనలు ఆలపించారు.

# ఎంఎల్ సి ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం



**వెల్దుర్తి, ఫిబ్రవరి 26 ( సిరి న్యూస్) :** ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు సంబంధించిన సామాగ్రి సర్వం సిద్ధం చేసినట్లు వెల్దుర్తి తహసిల్దార్ కృష్ణ తెలిపారు. మెదక్ జిల్లా నర్సాపూర్ శాసనసభ నియోజకవర్గం పరిధిలోని వెల్దుర్తి పోలింగ్ స్టేషన్ జిల్లా పరిషత్ హై స్కూల్ వెల్దుర్తి నందు నెంబర్ 439 పట్టభద్రుల కోసం అలాగే గ్రాడ్యుయేట్ టీచర్స్ పోలింగ్ స్టేషన్ నెంబర్ 232 లకు సంబంధించిన పోలింగ్ సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు చేరవేసినట్లు ఆయన పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు వసతులను ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణ అధికారులు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారని వివరించారు. ఎన్నికలలో స్వేచ్ఛగా, శాంతియుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ కృష్ణ కోరారు. వీరి వెంట ఆర్ఐ నర్సింగ్ యాదవ్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా కాంగ్రెస్ అభ్యర్థినే గెలిపించాలి




**మనోహరాబాద్, ఫిబ్రవరి 26 సిరి న్యూస్:** ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించాలని మనోహరాబాద్ మాజీ సర్పంచ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిటుకుల మహిపాల్ రెడ్డి పట్టభద్రులను కోరారు. బుధవారం మండల కేంద్రమైన మనోహరాబాద్ లో మహిపాల్ రెడ్డితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, సొసైటీ డైరెక్టర్ జావిద్ పాషా, నాయకులు నాగరాజు గౌడ్, శంకర్, ఇర్ఫాన్ తదితరులు పట్ట బద్రులను కలుసుకొని ఓటు వేయాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై పట్టభద్రులకు వివరించారు.

# శైవ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు



**రామయంపేట ఫిబ్రవరి 26 (సిరి న్యూస్):** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం నాడు రామాయంపేట మండలంలో ఉన్న శైవ క్షేత్రాలు భక్తులతో పోటెత్తాయి. ఉదయం తెల్లవారుజాము నుంచి భక్తులు శివాలయాలకు వెళ్లి భక్తి శ్రద్ధలతో శివునికి అభిషేకాలను నిర్వహించారు. హర హర మహాదేవ.. శంభో శంకర.. అంటూ భక్తులు చేసిన నినాదాలతో దేవాలయాలు మారుమోగిపోయాయి. రామయంపేట, నిజాంపేట మండలాల్లోని దాదాపుగా అన్ని గ్రామాల్లో ఉన్న శివాలయాల్లోకి భక్తులు, ప్రజలు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. రామాయంపేట పట్టణంలో ఉన్న శ్రీ రాజరాజేశ్వర దేవాలయం, (సీతయ్య గుడి) నగరేశ్వర దేవాలయం, అయ్యప్ప స్వామి దేవాలయం, శాంతమ్మ గుడి, మార్కండేయ మందిరం ఇంకా పలు దేవాలయాలకు భక్తులు వెళ్లి అభిషేకం నిర్వహించి, ఉపవాస దీక్షలు విరమించారు.






# జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో నిర్వహించిన
# మహా శివరాత్రి సంగీత విభావరి దృశ్యమాలిక









